# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 2 - ఏప్రిల్ - 2025 : పేజీలు 8


# సాగుభూమిని సారవంతం చేస్తాం

○ ఫారం పాండ్స్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ పిలుపు



**పెనుకొండ ఏప్రిల్ 1 మనం న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటుచేస్తున్న పారంపాండ్స్‌నుజిల్లాలో విరివిగా చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ రైతులకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం పెనుకొండ మండల పరిధిలోని రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కింద చేపడుతున్న పలు పనులను

మిగతా 2లో

# ఓ మహిళా హత్య కేసును ఛేదించిన మడకశిర పోలీసులు

➲ ముద్దాయి నరసింహామూర్తి అరెస్టు

➲ వివరాలు వెల్లడించిన పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వరులు



**మడకశిర, ఏప్రిల్ 01, మనంన్యూస్:** మడకశిర మండలం, కదిరే పల్లి పంచాయతీ పరిధిలోని ఉగ్రేపల్లి పారెస్ట్‌లో గత 15రోజుల క్రితం గుర్తు తెలియని ఓ మహిళా అస్తిపం జరంను పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెల్సిందే. ఈ కేసును పెనుకొండ డిఎస్పి వై. వెంకటేశ్వరులు, ట్రైనీ డిఎస్పీ ఉదయ్ పావని తమ పోలీసు సిబ్బందితో కలసి ఎట్టకేలకు కేసును ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పెనుకొండ డిఎస్పీ వెంకటేశ్వరులు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఓ మహిళా హత్య కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న మడకశిర పోలీసులు పక్కా సమాచారం సేకరించిన అర్బన్ సీఐ ఎస్. నగేష్ బాబు, ట్రైనీ డిఎస్పీ కె. ఉదయపావని, రూరల్ సీఐ రాజ్ కుమార్ ల సారథ్యంలో తమ సిబ్బంది ఏఎస్ఐ ముత్యాలు, పోలీసు కానిస్టేబుళ్ళు అవినాష్, నవీన్, రమణలు కలసి

మిగతా 2లో

# ప్రజా ప్రతినిధులు పేదల సేవలో ఉండాలి



మిగతా 8లో

*గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.*

- ✦ ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్
- ✦ అభివృద్ధిలో రాయదుర్గాన్ని అగ్రభాగాన నిలుపుతాం
- ✦ ప్రభుత్వ విప్ ,రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు
- ✦ సజావుగా ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం
- ✦ ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలోరాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడోస్థానంలో ఉంది
- ✦ వేసవికాలంలో పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు
- ✦ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 1 మనంన్యూస్ :** అనంతరం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి విప్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దేవాలయానికి చెందిన కళ్యాణమండపంలో ప్రజల నుంచివారుఆర్జీలనుస్వీకరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలనిఅధికారులనుజిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలు విప్, జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



# అభివృద్ధి,సంక్షేమాన్ని సీఎం పరుగులు పెట్టిస్తున్నాడు

➦ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అభివృద్ధి సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నాడని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ పట్టణంలోని గడంగ్ వీధి, కుమ్మరిదొడ్డి కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను స్వయంగా మంత్రి సవిత పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. మొన్న ఉగాది, నిన్న రంజాన్, పెన్షన్ల పండగను రాష్ట్రంలో జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షలకు పైగా లబ్ధిదారులకు రూ. 2,717 కోట్లు అందజేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో 2.61 లక్షల మందికి రూ.117 కోట్లు, పెనుకొండ నియోజక వర్గంలో 41 వేల మందికి రూ.17 కోట్లు అందజేస్తున్నామన్నారు.

**పెనుకొండ ఏప్రిల్ 1 మనం న్యూస్ :** రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్ర బాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉధృతంగా చేపడుతున్నారన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వితంతవులు, వృద్ధులకు రూ. 4 వేలు, వికలాంగులకు రూ. 6 వేల రూపాయలు పెన్షన్ అందజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టు బడుతూ, సీఎం చంద్రబాబునాయుడు పెన్షన్లు అందజేస్తు న్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుం టున్నామన్నారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతి, పోలవరం, విశాఖ రైల్వే జోన్ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. త్వరలో టీచర్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్



# ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణకు మరింత చర్యలు చేపడతాం..

▪ గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబు



**ధర్మవరం ఏప్రిల్ 01 మనంన్యూస్ :** ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధు నీకరణకు మరిన్ని చర్యలు చేపడతామని గుంతకల్ రైల్వే డివిజనల్ కమర్షియల్‌మేనేజర్‌శ్రీకాంత్‌రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్ బాబులు తెలిపారు. బుధవారం వారు ధర్మవరం రైల్వే స్టేషన్ స్టేషన్ మేనేజర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న ప్లాట్ ఫారం, విశ్రాంతి గది, బుకింగ్ కౌంటర్, తదితర వాటిని కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఇదిలా ఉండగా ప్లాట్ ఫామ్ వద్ద డ్రైనేజ్ నీరు బయటకు వస్తున్నాయని, ప్రయాణికులు దుర్వాసన భరించలేక పోతున్నారని రైల్వే డివిజన్ కమిటీ సభ్యులు భీమనేని ప్రసాద్ నాయుడు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన అధికారులు ధర్మవరం రైల్వే స్టేషన్‌లో అన్ని సమస్యలను తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణకు రు. 7.50 కోట్లకు గాను పేస్-1 కింద

మిగతా 2లో

# ఓ మహిళా హత్య కేసును చేదించిన మడకశిర పోలీసులు

మంగళవారం ముద్దాయి నరసింహా మూర్తి స్వగ్రామమైన కదిరేపల్లిలోని తన నివాసం వద్దకు వెళ్లగా అప్పటికే పోలీసులను గుర్తించిన ముద్దాయి తప్పించుకునేందుకు ప్రయ త్నించగా పోలీసులు చుట్టు ముట్టి స్టేషన్ కు తీసుకొచ్చి విచారించగ ముద్దాయి అసలైన విషయాలను వివరిస్తూ మహిళాను తానే హత్యచేసానని నేరం ఒప్పుకున్నాడన్నారు. ముద్దాయి చేసిన అప్పులు తీర్చేందుకు కర్నాటకలోని పావగడ తాలూకు, అరసి కెర కు చెందిన ఉమాదేవి తో ఉన్న బంగారు నగలు కోసం ముద్దాయి పక్కా ప్లాన్ చేసుకుని ఉమాదేవిని బాగా నమ్మించడన్నారు. మూర్తి మాయమాటలు నమ్మిన ఉమాదేవి బెంగళూరు నుంచి బస్‌లో తన స్వగ్రామం చేరుకుని అక్కడినుంచి పావగడ బస్ స్టాండు చేరుకోవడం జరిగిందన్నారు. ముద్దాయి తన బంధువు లోకేష్ కు చెందిన ద్విచక్రవాహనంలో పావగడక వెళ్లగా ఆమె అప్పటికే బస్ స్టాండ్‌లో ఉండగా మోటార్ సైకిల్‌లో తన స్వగ్రామం కదిరే పల్లికి తుసుకొచ్చి ఉమాదేవిని ఉగ్రేపల్లి పారెస్ట్ లోకి తీసుకెళ్లి శారీరకంగా అనుభవించి ఆమెను హత్యచేసి ఆమె శవం పై ఉన్న మంగల్య చైన్,చివిలో ఉన్న కమ్మలు, ముక్కు పుడక, బంగారు ఉంగరంను దొంగలించుకుని మడకశిరముత్తుట్‌ఫైనాన్స్‌లోపెట్టిలక్షకుపైగా డబ్బులు తీసుకున్నాడన్నారు. అక్కడి నుంచి ఇంటికి వచ్చి తన ఇంట్లోని గడరా, పారా తుసుకుని వెళ్లి పెద్దగా గుంత తీసి ఉమాదేవి మృత దేహంను పాతిపెట్టినట్లు ముద్దాయి నరసింమూర్తి వివరిస్తూ నేరంను అంగీకరించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ముద్దాయిని అరెస్టు చేసి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు డిఎస్పీ వెంకటేశ్వరులు తెలిపారు. మహిళా హత్య కేసును చేదించిన మడకశిర పోలీసు అధికారులు, సిబ్బందిని డిఎస్పీ వెంకటేశ్వరులు అభినందించారు.

# ధర్మవరం రైల్వే స్టేషన్ ఆధునికరణకు మరింత చర్యలు చేపడతాం..

మొదటిపేజీ తరువాయి...

రూ.3.50 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైల్వే స్టేషన్ లో జి.ఆర్.పి.ఆర్ పి.ఎఫ్ భవనాలు చాలా పాతవి కావడంతో వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించడానికి నిధులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. రైల్వే ఆసుపత్రిని నిర్మించడానికి కృషి చేస్తున్నామన్నారు. విశ్రాంతి గదిలోనూ,ప్రతి ప్లాట్ఫారంపై మరుగుదొడ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ నుంచి పుట్టపర్తి వెళ్లడానికి మరిన్ని బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గూడ్స్ షెడ్ కొట్టాల వైపు నుంచి వచ్చే ప్రయాణికుల కోసం బుకింగ్ కౌంటర్ ను నాలుగవ ప్లాట్ ఫామ్ వద్ద ఏర్పాటు చేస్తామన్నారు. రైల్వే స్టేషన్లో పాత కట్టడాలను మొత్తం తొలగించడం జరుగుతుందన్నారు.రు. 2.5 లక్షల రూపాయలతో నీటి ట్యాంకులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహ నాయుడు, కమర్షియల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీనియర్ సెక్షన్ సివిల్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ బాబూజీ రావు, ధర్మవరం స్టేషన్ వినియోగదారుల సలహా కమిటీ సభ్యుడు కాశీ విశ్వనాథ్, వంకదారి నాగరాజు, కోటి వెంకటేశులు, భీమనేని ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప జన్మదిన వేడుకలు



**మడకశిర, ఏప్రిల్ 01,మనంన్యూస్:** మడకశిర మండలం, గుండుమల మాజీ ఆదర్శ సర్పంచ్ చంద్రప్ప జన్మదినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గుండుమల గ్రామంలోని శ్రీ కరియమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి గ్రామ ప్రజలు, నాయకులు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు,ప్రజలుశాలువాకప్పి,పూల మాలలు వేసి ఘనంగా సన్మానుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. నియిజకవర్గంలోని నాయకులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ ప్రతినిధులు, తదితరులు ప్రత్యేక్షంగా, పలువురు పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తన జన్మ దినోత్సవం సందర్భంగా దీవించి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప పేరు పేరున కృతజ్ఞతలు,ధన్యవాదాలుతెలియజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,కుటుంబసభ్యులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని సీఎం పరుగులు పెట్టిస్తున్నాడు



ఇవ్వనున్నట్లు తెలిపారు.

**పెనుకొండ రూపరేఖలు మారుస్తున్నాం:** అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే పెనుకొండ పట్టణం రూపు రేఖలు మార్చినట్లు మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం పెనుకొండ పట్టణంలోనే రూ.5 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డు పూర్తి చేశామని, త్వరలో కోనాపురం, ఇస్లాపురంరోడ్లనుకూడానిర్మించబోతున్నామని వెల్లడించారు. ఇటీవలే పెనుకొండ ఆర్చ్‌ని అభివృద్ధి చేశామని, త్వరలో పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. పట్టణంలో తాగునీటి కల్పనకు ఇప్పటికే పటిష్ట చర్యలు తీసుకున్నామని మంత్రి సవిత తెలిపారు.

**పశువుల సంరక్షణకు పెద్దపీట:** ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల సంరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామనిమంత్రి సవిత వెల్లడించారు. ఇప్పటికే నియోజక వర్గ వ్యాప్తంగా గోకులం షెడ్లు నిర్మాణాలు ప్రారంభించామన్నారు. దీంతో పాటు పశువులకు నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి తాగునీటి తొట్టెలు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. స్వచ్ఛాంధ్రలో పెనుకొండ పట్టణాన్ని ప్రథమ స్థానంలో నిలుపుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. పట్టణాన్నిపరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు.

**ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తాం :** జగన్ ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులను ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తామని, వారు దోచుకున్న ప్రతి రూపాయిని కూడా స్వాధీనం చేసుకుని ప్రజలకిస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. గడిచిన అయిదేళ్లు దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందన్నారు. తప్పు చేయకుంటే ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని, రెడ్ బుక్ అంటే భయమెందుకని మంత్రి ప్రశ్నించారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటోందని స్పష్టంచేశారు. తప్పు చేసిన వారే బాత్రూమ్ లలో జారి పడుతున్నారని, వారికి కాళ్లు విరిగితున్నాయని, కొందరు బొంబాయికి ఫ్లైట్ లో వెళుతున్నారని, మరికొందరు మెంటల్ గా డిస్ట్రబ్ అవుతున్నారని, ఇంకొందరికి బీపీలు, షుగర్లు పెరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగుభూమిని సారవంతం చేస్తాం

జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ మరియు డ్వామా ఏపీ పీడితో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పశువుల నీటితొట్టెల నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు. పంచాయతీ గ్రామంలో నిర్మించిన మినీ గోకులాలను పరిశీలించి, లబ్దిదారులతో ముచ్చటించారు. గ్రామంలో నిర్మితమవుతున్న ఫారం పాండ్స్ ను తనిఖీ చేసిన ఆయన లబ్దిదారులకు యన్.టి.ఆర్. భరోసా పించన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సాగుభూమిని సారవంతం చేయడంలోనూ, ప్రతి ఏటా రైతులు బహుళ పంటల వైపు మళ్లేలా చేయడంలో ఫారం పాండ్స్ ఎంతగానో సహాయ పడతాయని తెలిపారు. వ్యవసాయ సాగులో నీటి కొరతను తీర్చి, పంటల దిగుబడిని పెంచడం తద్వారా రైతుల ఆదాయాన్ని పెంపుదల చేయడం దీని లక్ష్యమని వివరించారు. ఈ ఫారంపాండ్స్ వలన వర్షపు నీటిని సేకరించి నిల్వ చేసుకోవచ్చని, నిల్వ చేసిన నీటిని వ్యవసాయానికి, పశువులకు అందించుకోవచ్చని గుర్తుచేశారు. అలాగే చేపల పెంపకం లాంటి వాటిని కూడా చేపట్టేందుకు ఈ ఫారంపాండ్లను వినియోగించుకోవచ్చని రైతులకు స్పష్టం చేసారు. ఇన్ని లాభాలు కలిగి రైతులకు మేలు చేసే ఫారం ఫండ్లను విరివిగా చేపట్టేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు. ఎంత మంది రైతులు వచ్చిన వారందరూ ఉపయోగించుకునేలా పారం పాండ్స్ ను జిల్లా కలెక్టర్ మంజూరు చేస్తారని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం ఆదెమ్మ ఫారం పాండును పరిశీలించారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ల కార్యక్రమం ఎలా అమలు చేస్తున్నారు అని పరిశీలించారు. అంజనప్ప, గంగమ్మ, రత్నమ్మ, పెన్షన్ల లబ్ధిదారులతో ముచ్చటించారు. అనంతరం అరుణ ఆమె గోకులం షెడ్ను పరిశీలించారు. పశువులు తాగునీటి తొట్ల నిర్మాణం కార్యక్రమానికి పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, పిడి నరసయ్య, సెరికల్చర్ జేడి పద్మావతి తహసిల్దార్ శ్రీధర్, రాం పురం సర్పంచ్ శ్రీనివాసులు పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా మురడి అంజన్న రథోత్సవం



**డి హిరేహాల్ ఏప్రిల్ 1 మనం న్యూస్ :** మండల పరిధిలోని మురడి గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆలయం శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవాలలో భాగంగా ఆలయ ఎండోమెంటాల్ అధికారి, గ్రామ సర్పంచ్ గంగన్న, ఎంపీటీసీ గంగాధర్,ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలోస్వామివారికిఉదయంనుండి సాయంత్రం వరకు సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి దర్శనముకై భక్తులు వేకువ జమున నుండి క్యూ కట్టారు. వేడుకలలో భాగంగ సాయంత్రం వేళలో పూజలు నిర్వహించి గోవింద నామ స్మరణతో రథాన్ని లాగారు. రథోత్సవవేడుకలకుకర్ణాటక, ఆంధ్రప్రదేశ్, చుట్టు ప్రక్కల గ్రామాలనుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి రథోత్సవ వేడుకలలో పాల్గొని స్వామి వారిని దర్శిం చుకున్నారు. అక్కడ ఇబ్బందులు కలగకుండా, గొడవలకు తావులేకుండా రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ, స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, కనేకల్ ఎస్సై నాగమధు సిబ్బందులతో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిప్రశాంతంగారథోత్సవకార్యక్రమం పూర్తయ్యే వరకువారిభాద్యతనునిర్వర్తించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులు ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండాపోలీసులుచూడడం పై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, భక్తాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# కనుల పండుగగా శ్రీ చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవం



పూజలో పాల్గొన్న మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి టౌన్ ఏప్రిల్ 1 మనం న్యూస్ :** తొగట వీర క్షత్రియుల ఆరాధ్య దైవం సకల మానవాళికి కొంగుబంగారమై విరాజుల్లు శ్రీ చౌడేశ్వరి మాత పంచమ జ్యోతుల మహోత్సవం మండల కేంద్రమైన సోమందేపల్లిలో మంగళ వారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా, కనుల పండుగగా జరిగింది. దశాబ్దాల కాలంగా ఉగాది పర్వదినం సందర్భంగా అమ్మ వారికి ఉత్సవాల నిర్వహించడం ఆనవాయితీ. ప్రతి ఏటా నిర్వహించే ఈ వేడుకలకు వేలాది మంది భక్తులు జిల్లా నలుమూలలనుంచి కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున హాజరవుతారు. ఈ ఏడాది శ్రీ విశ్వ వసునామ సంవత్సర ఉగాది వేడుకలు చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల మహోత్సవం ఆలయ కమిటీ వారు ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించారు. మునుపెన్నడూ జరగని రీతిలో ఆలయాన్ని, పట్టణాన్నివిద్యుత్ దీపాల కాంతులతో సుందరంగా తీర్చిదిద్దారు. మంగళవారం తెల్లవారు జామున రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవిత, కూటమి నాయకులు నీరు గంటి చంద్ర శేఖర్, డివి ఆంజనేయులు, కురుబ శ్రీరాములతో కలిసి అమ్మవారి ప్రత్యేక పూజలలోపాల్గొన్నారు. పంచమ జ్యోతుల మహోత్సవాన్ని కనులారా తిల కించారు. ఈ సందర్భంగా మంత్రి సవితను ఆలయ ధర్మకర్త డిసి. ఈశ్వరయ్య సత్కరించారు. పూజలో భాగంగా రెండో రోజు అమ్మవారికి కుంకుమార్చన, సహస్ర కలసాభిషేకం, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో దేదీప్యమానంగా అలంకరించడం విశేషం. ఈ సందర్భంగా తొగట వీర క్షత్రియలు తయారుచేసిన పంచమ జ్యోతు లను తలపై ధరించి భక్తులు లాలి పాటలతో మం గళవారం తెల్లవారు జామున రెండు గంటల నుంచిగ్రామంలోనిపీర్ల చావిడి, ఆంజనేయ సర్కిల్, పాత బజార్, డిసి వారి వీధి, పాత మార్కెట్ ఏరియాల గుండా తలపై జ్యోతులు ధరించి ఆడిన నృత్యాలుభక్తులనువిశేషంగాఆకర్షించాయి. భక్తుల ను మైమరిపించే రీతిలో జ్యోతి సంఘం సభ్యులు అమ్మవారిసూత్ర పాఠాలకు తాళాలు అనుగుణంగా వేస్తూ ఆలపించడం విశేషం. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, మాజీ ఎంపీపీ డీసీ వెంకటేశులు, జెడ్పిటిసి డిసి అశోక్, తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సి సి హరి పాల్గొ న్నారు. సకల మానవాళి సుభిక్షంగా ఉండాలని, భారతదేశంప్రపంచంలోఅత్యంతస్థాయికి ఎదగా లని,ప్రజలందరూబాగుండాలని,సకల సౌభాగ్యాలు దేశ ప్రజలకు అందించాలని శ్రీ చౌడేశ్వరి మాతకు పూజలునిర్వహించినట్లుతెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికిప్రీతిపూర్వకంగా వందలాదిగా మేకలు, గొర్రెలు, పొట్టేలు, కోళ్లు నైవేద్యంగా బలి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జ్యోతి సంఘం సభ్యులు, వేలాదిమంది అమ్మవారి భక్తులు, ముఖ్యంగా మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆత్మహత్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శ

– అధైర్యపడకండి అండగా ఉంటాం – ఎమ్మెల్యే రాజు



**మడకశిర, ఏప్రిల్ 01,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని గాంధీ బజార్ లో నివాసం ఉంటున్న విశ్వకర్మ కృష్ణా చారి కుటుంబం గత నలుగురోజులు క్రితం భార్య పిల్లలతో ఆత్మ హత్య చేసుకున్న విషయం తెల్సిందే. ఈ విషా దకరమైన సంఘటన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, అగళి జడ్పీటీసీ ఉమేష్ ఆచారి, తదితరులు కలసి మంగళవారం మృతుల కుటుంబం చేరుకుని మృతుల చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతం కుటుంబ సభ్యులు కృష్ణా చారి తల్లి తండ్రి, సోదరులను పరామర్శించారు. ఆత్మ హత్యలకు గల కారణాలను అడిగి తెలు సుకున్నారు.కృష్ణాచారి, భార్య సరళమ్మ, 10వ తరగతి చదువు కుంటున్న సంతోష్,6వతరగతి చదువుకుంటున్న భువనేష్ లు ఆత్మ హత్యకు పాల్పడటం పట్ల ఆయన తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేసారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆయన దేవుడిని ప్రారహించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అధైర్య పడకండి, ధైర్యంగా ఉండాలని మనోధైర్యంనింపారు.అన్నివిధలుగాఅండగాఉంటామనిఎమ్మెల్యే బాధిత కుటు ంబసభ్యులకుభరోసానిచ్చారు.ఎమ్మెల్యేవెంట స్థానిక నాయకులు, పాల్గొన్నారు

# రొళ్ల ఇందిరమ్మ కాలనిలో పశువుల నీటితట్టి నిర్మాణంకు శంకుస్థాపన

– రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ పాండురంగప్ప



**రొళ్ల, ఏప్రిల్ 01,మనంన్యూస్:** రొళ్ల మండలకేంద్రమైన రొళ్ల ఇందిరమ్మ కాలనిలో పశువుల నీటితట్టి నిర్మాణంనకు మంగళవారం శంకుస్థాపన చేసినట్లు రాష్ట్ర కుంచిటి వక్కలిగ సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహం ఎంత ముఖ్యమో పశువులు, మూగ జీవాదుల దాహం కూడా అంతే ముఖ్యమన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఉపాధి హామీపథకం ద్వారా నీటి తట్టిలను ఏర్పాటు చేసి మూగజీవాదుల దాహం తీర్చడానికి చర్యలు చేపట్టిందన్నారు. దీనిలో భాగంగానే రొళ్ల మండలంలో కూడా విరివిగా నీటి తట్టిలు ఏర్పాటుకు భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డు చైర్మన్ బిఎస్ గురుమూర్తి, ఉపాధి హామీ పథకం సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మండల కార్యదర్శి జి కె ఈరన్న, టిడిపి క్లస్టర్ ఇంచార్జీలు భరత్,ఆనంద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

– అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కృష్ణమూర్తి ,సర్పంచ్ డేగల లలితమ్మ



**సింగనమల ఏప్రిల్ 01 మనం న్యూస్ :** ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల సంరక్షణకు కూటమి ప్రభుత్వంఅధిక ప్రాధాన్యత ఇస్తుందని సర్పంచ్ డేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం సింగనమల మండలం గుమ్మే పల్లి గ్రామంలో వేసవి దృష్ట పశువుల సంరక్షణకు నీటి తొట్టెల ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వేసవి దృష్ట రాష్ట్ర ప్రభుత్వం పశు వులకు మరియు రైతులకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం చాలా సంతోషదగ్గ విషయమని వీటిని రైతులు పశువుల కాపర్లు బాధ్యతగా ఉపయోగిం చుకోవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్ర మంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ తెలుగుదేశం నాయకులు కురువ ఓబుళపతి ఆదిరెడ్డి లక్ష్మయ్య శివయ్య నరసింహుడు ఓబులేసు మల్లికార్జున ప్రసాదు తాండ వెంకటప్ప వడ్డే రామాంజనేయులువడ్డేనల్లప్పసురేష్ బెస్త రంగ నాయకులు బాల బ్రహ్మమాచారి బెస్త రామచంద్ర బెస్త ఓబులపతి బెస్త అంకన్న జనార్ధన్ డేగల రమేష్ మంగళ లక్ష్మీ నాథ్ బెస్త రంగనాయకులు డేగలకిరణ్వడ్డేనల్లప్ప పెద్ద ఓబులేసు గండే వెంక టేష్ఓబయ్యపూలకుంట ఆదినారాయణ మంగళ శ్రీరాములు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# అవ్వ తాతల కళ్ళలో ఆనందం చూస్తున్నాం

– పింఛన్ల పంపిణీలో 17వ వార్డు కౌన్సిలర్ సుభద్రనాగేంద్ర

**మడకశిర, ఏప్రిల్ 01,మనంన్యూస్:** ఎన్ డీ ఏ కూటమి ప్రభుత్వ పాలనలో అవ్వ, తాత,దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సుభద్రనాగేంద్ర తెలిపారు. మడకశిర పట్టణంలోని 16,17వ వార్డులలో మంగళవారం ఉదయం ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్దిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేసారు.టిటిడి బోర్డు మారుతీ నగర్ , బేల్దర్ కాలనీ , నాగన్న కుంట , సిసి బండలలో' సచివాలయ సిబ్బందితో కలసి గడపగడపకు వెళ్లి లబ్దిదారులకు డబ్బులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలోసచివాలయ అధికారులు గిరి , విఆర్వో కవిత , మెప్మా ఆర్‌పిలు శకుంతలమ్మ, అఖిలమ్మ , టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఉదుగూరు శ్రీ కెంచమాంభదేవి ఆలయంకు వంటసామాగ్రులు వితరణ

– ఆలయ పట్టం పూజారప్ప సిద్దేశ్వరప్ప



**అమరాపురం, ఏప్రిల్ 01, మనంన్యూస్:** అమరాపురం మండలం, ఉదుగూరు శ్రీ కెంచమాంభదేవి ఆలయంనకు పావగడ తాలూకు ఎస్ఆర్ పాళ్య గ్రామానికి చెందిన సిద్దగంగప్ప, జోగన్నలు కలసి వంట సామాగ్రులలో భాగంగా పాతర, ప్లేట్ లు బహుకరించినట్లు దేవాలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి తెలిపారు. అమ్మవారి జాతర, దసరా ఉత్సవాలు, ఇతరాత్ర ప్రత్యేక పూజలు నిర్వహి ంచినసందర్భంగా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ చేయు శుభసందర్భంగా దేవాలయంనకు సంబం దించిన సోమేనళ్ళి జానకల్లు గోత్రంనకు చెందిన అన్నదమ్ములు, అక్కా చెల్లెమ్మలు, తదితరులు వారివారి శక్తి మేరకు వంట సామాగ్రులు అందిస్తున్న విషయం తెల్సిందే. దీనిలో భాగంగానే మంగళవారం ఎస్ఆర్ పాళ్య గ్రామానికి చెందినవారు పెద్దవి సిల్వరు పత్రాలు, ప్లేట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాల యం యజమానులు,కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ ద్యామలాంభదేవికి ప్రత్యేక పూజలు



**అమరాపురం,ఏప్రిల్ 01మనంన్యూస్:** కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా హిరగుం టునూరు గ్రామంలో వెలసిన శ్రీ ద్యామ లాంభదేవికిమంగళవారం ప్రత్యేక పూజ లు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చ కులు మంజునాథ్ తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు, కుంకు మర్చనలు జరిపి, ప్రత్యేక అలంకరణచేసి నైవేద్యం సమర్పించి మహమంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగించారు. దేవాల యంఅభివృద్ధికమిటీసేవా ట్రస్టు ఆధ్వర్యం లోభక్తులకుఅన్న సంతర్పణ గావిం చారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులే కాక కర్ణాటకలోని వివిధ ప్రాంతాలతో పాటు మడకశిరనియోజకవర్గంలోనిపలు గ్రామా ల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# డిసిసి అధ్యక్షులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన హాజీ అమానుల్లా ఖాన్



**హిందూపురం టౌన్ ఏప్రిల్ 1 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్. ఇన యతుల్లాను కాంగ్రెస్ పార్టీ హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ. కిఫాయతుల్లాకు స్థానిక పట్టణానికి చెందిన హాజి అమనుల్లా ఖాన్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇనాయతుల్లాకు మిఠాయిలు, డ్రై ఫ్రూట్ లు అందించి పూల మాలలు వేసి శుభాకాంక్షలు తెలియ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లిమ్ సోదరులు రంజాన్ పర్వదినం జరుపుకొన్న శుభ సందర్భన్ని పురస్కరించుకుని హాజి అమనుల్లా ఖాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు డిసిసి అధ్యక్షులకు శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఫోన్ ల ద్వారా, వాట్స్ ఆప్ మెసేజ్ ల ద్వారా మరియు స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందుకు డిసిసి అధ్యక్షులు హర్షం వ్యక్తం చేస్తూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# పశువుల దాహం తీర్చేందుకు నీటి తొట్టెలకు భూమి పూజ కార్యక్రమం

ఎంపీడీవో ఇన్చార్జి అంజనప్ప



**నంబులపూలకుంట ఏప్రిల్ 1 మనంన్యూస్ :** మండల పరిధి మంగళవారం తిమ్మమ్మ మర్రిమాను గ్రామ వద్ద పశువులకు దాహం తీర్చేందుకు నీటి తొట్టెలు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో అంజనప్ప మాట్లాడుతూ ఎండాకాలంలో ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నాయి అలాంటప్పుడు మూగ జీవులకు నీరు చాలా అవసరం పశువులు దాహం తీర్చేందుకు అవసరమైన ప్రాంతాలకు గుర్తించి ప్రభుత్వం వారు మన ఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్ జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ ద్వారా మండల వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో 67 నీటి తొట్టెలను నిర్మాణానికి అనుమతి ఇవ్వడం జరిగింది రెండు వారాల లోపల పూర్తి చేయాలి ఒక్కొక్క నీటి తోటి విలువ 31250 రూపాయలు ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి టిడిపి నాయకులు బిజెపి నాయకుల సర్పంచ్ విష్ణుమూర్తి ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రూ.3.64 లక్షలు పలికిన ఓడి చెరువు వారపు సంత వేలం

**ఓడి చెరువు,ఏప్రిల్ 01, మనంన్యూస్:** ఓడి చెరువు మండల కేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వారపు సొంత వేలం పాట రూ. 3,64,000 రూపాయలకు ఆకు తోటపల్లికి చెందిన చంద్రశేఖర్ వేలంపాటలు దక్కించుకున్నాడు. గ్రామ సర్పంచ్ గోవిందా అధ్యక్షతన ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఈవోఆర్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ కార్యదర్శి శ్రీకాంత్ వేలంపాటను నిర్వహించారు ఈ వేలంపాటలు 39 మంది సభ్యులు పాల్గొన్నారు. వేలంపాట ద్వారా అత్యధిక మొత్తం పాట పాడి దక్కించుకున్నాడుఅదేవిధంగాలోడింగ్అన్లోడింగ్సంబంధించినిర్వహించిన వేలంపాటలలోభుజంగరావు1.81 లక్ష దక్కించుకున్నట్లు గ్రామ కార్యదర్శి తెలియజేశారు.



# పెన్షన్ లబ్దిదారులకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– పశువులు మూగ జీవాదులు దాహం తీర్చేందుకు చర్యలు – ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు





**గుడిబండ, ఏప్రిల్ 01,మనంన్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లబ్ధిదారులు అవ్వ,తాత, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర పెన్షన్ లభిదారుకు భరోసా అల్పించడమే కూటమి ప్రభుత్వ ద్యేయమని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. గుడిబండ మండలంలోని ఎస్. రాయపురం తదితర గ్రామాలలో ఎమ్మెల్యే, ఎంపీడీఓ గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప తదితరులు కలసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లబ్దిదారులకు నగదు పంపిణీ చేసారు.మండలంలోని పంచాయతీ కేంద్రమైన ఎస్. రాయపురంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా తాగునీరు తట్టి నిర్మాణంనకు భూమి పూజ చేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతుండడంతో ప్రజలతో పాటు పశువులు, మూగ జీవాదులు దాహం తీర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కావున నీటి తట్టిల నిర్మాణం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిందిగా ఆయన తెలిపారు. తట్టిలకు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్ హరికి సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది, స్థానిక నాయకులు లక్ష్మీ నరసప్ప, మల్లేష్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో పాంచజన్య విద్యార్థిని అలీషా అంజుమ్‌కు ప్రథమ ర్యాంకు





**హిందూపురం టౌన్ ఏప్రిల్ 01 మనంన్యూస్ :** ఉపాధ్యాయుల శ్రమ – విద్యార్థుల కఠోర దీక్ష – తల్లిదండ్రుల సహకారంతో జాతీయ స్థాయిలో పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాలకు మంచి గుర్తింపు లభించిందని పాఠశాల వ్యవ స్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు అన్నారు. ఇటీవల నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలియాన్స్ ఇండియా (ఎన్ ఐఎస్ఎ) జాతీయ స్థాయిలో 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఎన్ఏది–2024 పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో పాంచజన్య పాఠశాలకు చెందిన 3 వ తరగతి విద్యార్థిని అలీషా అంజుమ్ జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించింది. ఈ విష యంపైమంగళవారం పాఠశాలలో యాజమాన్యం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పాంచ జన్య శ్రీనివాసులు,సెక్రేటరీనందకుమార్‌లు మాట్లాడు తూ నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలియాన్స్ ఇండియా వారు జాతీయస్థాయిలో ఎన్ఏఏది – 2024 పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షల్లో జాతీయ స్థాయిలో లక్షలాది మంది ఆయా తర గతుల వారీగా దాదాపుగా 500 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలు విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక ఆలోచన, తార్కికం, సమస్య పరిష్కారం, బహుళ మేధస్సు అంశాలపై నిర్వహించారు. పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు నుంచి ర్యాంకులు సాధించారు. ఇందులో 3 వ తరగతిలో అలీషా అంజుమ్ జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించింది. దీంతో పాటు రాష్ట్ర స్థాయిలో సైతం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు మరో 20 మంది విద్యార్థులు ర్యాంకులుసాధించారనివివరించారు. అలీషాఅంజుమ్‌తొలిస్థానం సాధించినందుకు మేము చాలా గర్వపడుతున్నాము మరియు ఆమెకు మా హృదయపూర్వకఅభినందనలుతెలుపుతున్నాం. ఆమెఅత్యుత్తమ ప్రద ర్శనకు నిదర్శనంగా అలీషా రూ. 25,000 నగదు బహుమతిని అందుకుంది. దాదాపు 20 మందికి పైగా విద్యార్థులు ఏపీ స్టేట్ 1,2,3 ర్యాంకులు సాధించారు. ఈ సాఫల్యం మా విద్యార్థులు ఉపాధ్యాయుల కృషి మరియు అంకితభావానికి ప్రకాశవంతమైన ఉదాహరణ యని పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరిటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు విద్యార్థిని తల్లి దండ్రులు ఆఫ్రోజ్ బాను, ఇనాయత్ భాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామజిక భద్రత పెన్షన్ నగదు పంపిణీ

– ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర, ఏప్రిల్ 01,మనంన్యూస్:** మడకశిర మండలంలోని ఉక్కడరంగాపురం గ్రామంలో మంగళవారం పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే, టీటీడీ పాల కమండలి సభ్యులు ఎంఎస్ రాజు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పథకం ద్వారా లబ్దిదారులకు నగదు పంపిణీ చేసారు. వేసవి ఎండలు మండతుండడంతో అదే గ్రామంలో పశువులకు, మూగ జీవధులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటితట్టి నిర్మాణం నకు ఎమ్మెల్యేతో పాటు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు కలసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తన ద్యేయమన్నారు. ఎండలు రోజు రోజుకు బల పడుతున్న దృష్ట్యా పశువులు, మూగ జీవాదుల దాహం తీర్చేందుకు ఉపాధి పథకం ద్వారా తాగునీరు తట్టిలు నిర్మించడం జరుగుతుం దన్నారు. నీటి తొట్టిలునిర్మాణంపనులు వేగవంతం చేసి తాగునీరు సరఫరా చేయాల్సి ందిగా ఆయన సంబంధిత సకల అధికారులను ఆదేశించారు. అవ్వ తాతలకు, దివ్యాంగులకు, వంటరి మహిళలకు తదితరులకు పెన్షన్ నగదును సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ సోనిబాయి, సచివాలయ సిబ్బంది, మండల కన్వీనర్ లక్ష్మీ నారాయణ,ఎస్సీ సెల్ నాయకుడు, ఆర్ డబ్ల్యూ ఎస్ మాజీ ఇంజనీర్ మల్లికార్జున, ఉపాధిహామీపథం అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీడీవో యాదవేంద్ర,జెడ్పీటిసి ఉమేష్



**అగళి,ఏప్రిల్ 01 మనంన్యూస్:** మండలంలో ఎంపీడీవో యాదవేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుండే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేపట్టారు. ఇందులో భాగంగా పలు గ్రామాలలో జడ్పీటిసి ఉమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని ప్రతినెల ఏదో ఒక గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెన్షన్ల పంపీణీ చేపడుతుండటమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎంపిడిఓ యాదవేంద్ర పెన్షన్ పంపిణీ అధికారులు ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో గ్రామాల్లో మంగళవారం ఇంటి వద్దకే వెళ్ళిలబ్దిదారులకుఎన్టీఆర్భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో యాదవేంద్ర మాట్లాడుతూమండలంలోఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తొలిరోజే వందశాతం పంపిణీ చేసేందుకు అధికారులతో కలిసి అన్నిరకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. అదేవిధంగా డొక్కల పల్లి గ్రామంలో కన్వీనర్ కుమారస్వామి, సీనియర్ నాయకులు కసాపురం గ్రామంలో శ్రీనివాసచార్, గాయత్రి కాలనీ గ్రామంలో టీ పొడి రామనపల్లి గ్రామంలో డాక్టర్ కృష్ణప్ప, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేరస్తూ అభివృద్దే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి రెండింటిని సమతూకంలోతీసుకెళ్ళటంముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మాత్రమే సాద్యం అన్నారు.ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ అధికారులు, పంచాయతీకార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



## పాపిరెడ్డిపల్లి లింగన్న హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు

– రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలే హత్యకు కారణం – ధర్మవరం డిఎస్‌పి హేమంత్ కుమార్

**ధర్మవరం ఏప్రిల్ 01మనం న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి లో వైసిపి కార్యకర్త కురబ మజ్జిగ లింగన్న(55) ఉగాది పండుగ రోజు హత్యకు గురికావడం విధితమే. లింగన్న హత్య కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను బుధవారం రామగిరి వద్ద పోలీసులు అరెస్టు చేశారు. వాటి వివరాలను ధర్మవరం డి. ఎస్.పి హేమంత్ కుమార్ మీడియాకు వెల్లడించారు.ఇటీవల మజ్జిగ లింగన్న కుమారుడు మనోహర్ తన అత్తారింటికి వెళ్తుండగా మార్గమధ్యంలో పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం వర్గీయుడు ధర్మవరపు రమేష్ కుమారుడు ఆదర్స్, ధర్మవరపు మహేష్ కుమారుడు మనోజ్ నాయుడులు మనోహర్ ను అభ్యంతరకరంగాహేళనచేశారు.విషయం తెలుసుకున్న లింగన్న తన ఇంటివద్ద వెళ్తున్న ఆదర్స్, మనోజ్ నాయుడు,వారి అనుచరులను మందలించాడు. తన కుమారుడిని హేళన చేసి మాట్లాడడం సహించరానిదని హెచ్చరించాడు. దీనితో వారి



మధ్య గొడవ జరిగింది. రెచ్చిపోయిన ఆదర్స్, మనోజ్ నాయుడు వారి అనుచరులు కలసి లింగన్నపై కట్టెలతో దాడి చేశారు. అడ్డుకోబోయిన అతడి కుమారుడిపై కూడా దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన లింగన్నను చికిత్స నిమిత్తం అనంతపురంలోని కిమ్స్ సవీర అస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం లింగన్న మృతి చెందాడు. మృతుడి భార్య పిర్యాదు మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సత్యసాయి జిల్లా ఎస్.పి.వి. రత్న ఆదేశం మేరకు డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో రామగిరి సీఐ శ్రీధర్ దర్యాప్తు వేగం పెంచినిందితులకోసంప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి,తీవ్రంగా గాలించి రామగిరి శివార్లలో ఆదర్స్, మనోజ్ నాయుడులను అరెస్టు చేశారు. కాగా లింగన్నహత్యకేసులోనినిందితులను కేవలం రెండు రోజుల్లో అరెస్టు చేసిన రామగిరి సీఐ శ్రీధర్, అతడి బృందాన్ని జిల్లా ఎస్.పి ప్రశంసించారు.

## ఉల్లైకెరలో మూడు రోజులపాటు మారమ్మ దేవత జాతర మహోత్సవాలు

**అగళి, ఏప్రిల్ 01 మనంన్యూస్:** మండల పరిధిలోని ఉల్లేకెర గ్రామం లో వెలసిన పురాతన మారమ్మ దేవత జాతర మహోత్సవాలను ఈనెల 6,7,8 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు అర్చకుడు నాగరాజు తో పాటు ఆలయ కమిటీ చైర్మన్ ఎం.దేవరాజు, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ స్తులు దేవరాజు, భూతరాజు, తెలిపారు. 15వ వార్షికోత్సవంలో భాగంగా కొగ్గేనరు గుడి కట్టు భక్తులు,ఎమ్మే నవర అన్నదమ్ములు, గ్రామస్తులు కలసి మారమ్మ దేవత జలధి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 6వ తేదీ ఆదివారం మారమ్మ, కరియమ్మ దేవతలకు మహా మంగళ హారతి,జలది ఉత్సవ కార్యక్రమం,7వ తేదీ సోమవారం తెల్లవారుజాము నుండే మారమ్మ కరియమ్మ దేవతలకు గంగ స్నాన పూజ,ఆడబిడ్డలకు ప్రసాద వితరణ, అగ్నిగుండం,గర్భగుడి ప్రవేశం,101 నైవేద్యాలు,కళస స్థాపన, మధ్యాహ్నం మారమ్మ దేవత బ్రహ్మ రథోత్సవం,రాత్రి పూల పల్లకి రథోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు అమ్మవారికి మొక్కుబడుల తలనీలాలు సమర్పించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మారమ్మ దేవత జాతరకు చుట్టుప్రక్కల గ్రామస్తులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మారమ్మ కర్యమ్మ దేవ తల అమ్మవారి కృపా కటాక్షాలు, ఆశీర్వా దం పొందాలని గ్రామస్తులు కోరారు.



## స్టోర్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించండి

– డిఎస్ఓ వంశీ కృష్ణ సమావేశం – ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర, ఏప్రిల్ 01,మనంన్యూస్:** మడకశిర నియోజక వర్గంలోని స్టోర్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఎమ్మెల్యే, టీటీడీ సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో మంగళవారం డిఎస్ఓ వంశీ కృష్ణ, సిఎస్‌డిటిలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా గత ఆగస్టు నెల నుంచికి రిజిస్టర్ ప్రకారం రేషన్ పంపిణీ చేయడం జరుగుతుండేదని కానీ ఏప్రిల్ నెలకి సంబంధించి జనవరి, ఫిబ్రవరి,మార్చి, మూడు నెలలు వేసిన బియ్యాన్ని యావరేజ్ చేసి సరుకులు ఆర్వో చేయడం జరిగిందన్నారు.దీని కారణంగా ప్రతి డీలర్‌కు బియ్యం చాలా తక్కువ రావడం జరిగిందన్నారు. దీనివల్ల లబ్ధిదారులకు డీలర్లు బియ్యం పూర్తి స్థాయిలో బియ్యం ఇవ్వలేకపోతున్నార న్నారు.ఎమ్మెల్యే సూచనలు, సలహాలు పట్ల స్పందించిన డి ఎస్ ఓ మాట్లాడుతూ డీలర్ల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూస్తామని డిఎస్ఓ ఎమ్మెల్యే కు భరోసా నిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, సిఎస్‌డిటిలు లక్ష్మీ నరసమ్మ, నవీన్ కుమార్, భాగ్యమ్మ తదితరులు,మండల కన్వీనర్లు, స్టోర్ డీలర్లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మల్లాలమ్మదేవత జాతర మహోత్సవం



**గోరంట్ల ఏప్రిల్ 01మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలో చిత్రావతి నది ఒడ్డున వెలసినశ్రీ మల్లాలమ్మ దేవత జాతర మహోత్సవం మంగళవారం గోరంట్ల పట్టణంలోని మేదర కులస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి మహిళలు ఉపవాసముండి అమ్మవారికి జ్యోతుల మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేదర బంధువులు ఊరేగింపుతోఘనంగా నిర్వహించారు.

## 3న గుడిబండ వారపు పశువుల సంత బహిరంగ వేలం పాట

– కార్యదర్శి ప్రకాష్

**గుడిబండ, ఏప్రిల్ 01,మనంన్యూస్:** ఇదే నెల 3న గురువారం మండల కేంద్రమైన గుడిబండ మేజర్ గ్రామపంచాయతీ గుడిబండ వారపు పశువుల సంత బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రకాష్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 3న గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జిబి కరుణాకర్ గౌడ్అధ్యక్షతన విస్తరణఅధికారి నాగరాజ్ నాయక్, సమక్షంలో జరిగే బహిరంగ వేలం పాటలో పాల్గొనేవారు వారపు పశువుల సంతకు రూ 6లక్షలు ముందుగానే నగదు చెల్లించాలన్నారు. వేలం పాటలోపాల్గొనేవారుపంచాయతీకిఎలాంటిపన్నులుబకాయిలు ఉండరాధన్నారు.వేలం పాటలో దక్కించుకున్నవారు 48 గంటలులోపు పూర్తి మొత్తం చెల్లించాలన్నారు.వేలం పాటను రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి హక్కు ఉందన్నారు. మరింత సమాచారం కోసం కార్యాలయం పని వేళలోపంచాయతీకార్యదర్శినిసంప్రదించాల్సిందిగాకార్యదర్శి ప్రకాష్ కోరారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందజేత

**కూడేరు ఏప్రిల్ 1 మనంన్యూస్ :** కూడేరు మండలం కలగళ్ల గ్రామానికి చెందిన గుజ్జుల గోవిందప్పకు పెన్షన్ ఇవ్వాల్సి ఉండగా. అనారోగ్యంతో అనంతపురంప్రభుత్వఆసుపత్రి ఎందు చికిత్స పొందుతూ ఉండడంతో టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి పెన్షన్ అందజేశాడు. పెన్షన్ తీసుకున్న గోవిందప్ప సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, పెన్షన్ ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసాడు, అలాగే ఆసుపత్రికి వచ్చి పెన్షన్ అందజేసిన ఉద్యోగి లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## 3న చలో కదిరి జయప్రదం చేయండి

– ముస్లీం ఐక్య వేదిక అధ్యక్షుడు వాసీమ్ బేగ్

**మడకశిర, ఏప్రిల్ 01,మనంన్యూస్:** ఇదే నెల 3న గురువారం చలో కదిరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా మడకశిర నియోజకవర్గం ముస్లీం ఐక్య వేదిక అధ్యక్షుడు వాసీమ్ బేగ్ తెలిపాడు. మంగళవారంసమావేశంలో ఆయన మాట్లాడుతూఈ నెల 3న కదిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ముస్లిం ఐక్యవేధిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వక్ఫు సవరణబిల్లు కు వ్యతిరే కంగానిర్వహించే శాంతియుత నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లీం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరాడు.



# 9 నుంచి15 వరకూ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర చాంపియన్ షిప్ హాకీ పోటీలు..

**– హాకీ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సూర్యప్రకాష్**




**ధర్మవరం ఏప్రిల్ 01 మనంన్యూస్:** ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 6 నుంచి 9 వతేదీ వరకు 15వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర ఛాంపియన్ షిప్ హాకీ పోటీలు జరుగునని హాకీ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సూర్యప్రకాష్ తెలిపారు. మంగళవారం ఆయనవిలేకర్లతో మాట్లాడుతూ దివంగత వ్యాయామ ఉపాధ్యాయులు ఊకా అశ్వర్థ నారాయణ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహి స్తున్నట్లు ఆయన తెలియజేశారు. గతంలో అశ్వర్త నారాయణ శిక్షణలో అనేక మంది మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగారన్నారు. ఈ టోర్నమెంట్ ను రాష్ట్ర హాకీ అసోషియేషన్ సౌజన్యంతో జిల్లా అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి 22 జట్లు పాల్గొంటాయన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకా రులను జాతీయ స్థాయి పోటీల్లోపాల్గొనేరాష్ట్రజట్టుకుఎంపికచేస్తారనిఆయనవెల్లడించారు. క్రీడాకారులకు భోజన, వసతి, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు.

# ఐదు మంది జూదరులు అరెస్ట్

**అగళి, ఏప్రిల్ 01 మనంన్యూస్ :** మండల పరిధిలోని రామాపురం గ్రామం పొలిమేరలోని వక్క తోటలో జూదమాడుతున్నట్లు సమాచారం రావడంతో స్థానికఎస్సైవీరేష్ తన సిబ్బందితో పాటు వెళ్లి జూదమాడుతున్న ఐదు మందిని అరెస్టుచేసివారి వద్ద నుండి 3400 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని వారిపైకేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూమట్కాజూదం అక్రమ మద్యం అసాంఘిక కార్యక్రమాలు తదితర నిషేధిత కార్యక్రమాలకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు

# కూటమి ప్రభుత్వం న్యాయవాది గోవిందప్ప ఏజీపీగా నియామకం



**అగళి,ఏప్రిల్ 01 మనంన్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రభుత్వ కేసులను వాదించడానికి అగళి మండలం కసాపురం గ్రామానికి చెందిన చెందిన ప్రభుత్వ న్యాయవాది గోవిందప్ప కు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్టిడర్ (ఎజిపి) గా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది,ఈ సందర్భంగా న్యాయవాది గోవిందప్ప మాట్లాడుతూ ప్రభుత్వం అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ గా నియమితులు కావడానికి ఈ అవకాశం ఇచ్చిన టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు న్యాయవాది గోవిందప్ప తెలిపారు.ఏజీపీగా నియమితులైన న్యాయవాది గోవిందప్ప కు మడకశిర నియోజకవర్గ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్**



**కూడేరు ఏప్రిల్ 1 మనంన్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీవీబీ బాలికల పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలుగా పదవ తరగతి పరీక్షలను నిర్వహించారు. ఈ సంవత్సరం జిల్లా అధికారులు పరీక్ష కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో ఈ సంవ త్సరం ఎలాంటి అవతవకలు జరగకుండా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు . రెండు పరీక్షా కేంద్రాలలో 286 మంది విద్యార్థులు సోషల్ పరీక్షకు హాజరు కావలసి ఉండగా నలుగురు విద్యార్థులు గైర్హా హాజరు అయినట్లు తెలిపారు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన ఇన్విజిలేటర్లులకు, ఎగ్జామినేషన్ చీఫ్ , మెడికల్ సిబ్బందికి, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ నిర్వహించిన కూడేరు సీఐ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రబాబు సీఎం అయ్యాకే ప్రజలకు భరోసా వచ్చింది



- ప్రతి నెల ఒకటో తేదీన తలుపుతట్టి పింఛన్ ఇస్తున్నాం
- త్వరలోనే అర్హులందరికీ కొత్త పింఛన్లు వస్తాయి
- పింఛన్ల పంపిణీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి ఏప్రిల్ 01మనం న్యూస్ :** చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాకే రాష్ట్రంలో ప్రజలకు ఒక భరోసా వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో బుధవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అమె పాల్గొన్నారు. సునీతమ్మ ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తూ పింఛన్ దారుల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా ఒకటో తేదీ ఇంటి వద్దకు పింఛన్ వస్తుందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా సునీతమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజలు ఒక అభద్రతా భావంతో ఉండేవారని, ఇప్పుడే ప్రజలకు ఒక నమ్మకం, భరోసా వచ్చిందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ పింఛన్ దారుల తలుపుతట్టి పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం తమదేనని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అర్హులైన వారి పింఛన్లు తొలగించారని ఆమె ఆరోపించారు. ఎలాంటి వికలత్వం లేకున్నా చాలామంది పింఛన్లు తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి పింఛన్లు కచ్చితంగా తొలగిస్తామన్నారు.అలాగేఅర్హులైనవారందరికీ త్వరలోనే కొత్త పింఛన్లు వస్తాయని ఆమె స్పష్టం చేశారు.



# పశువుల నీటి తొట్టెలకు భూమి పూజ కార్యక్రమం

**– పాల్గొన్న కూటమి నాయకులు**



**అగళి,ఏప్రిల్ 01 మనం న్యూస్ :** మండల పరిధిలోని మధూడి పంచాయతీ ఎం గొల్లహట్టి గ్రామ వద్ద రామనపల్లి పంచాయతీ కసాపురం గ్రామం వద్ద పశువులకు దాహం తీర్చేందుకు నీటి తొట్టెలు నిర్మించడానికి మంగళవారం ఉపాధి హామీ పథకంలో భాగంగా నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కించప్ప యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నాయి మూగ జీవులకు నీరు చాలా అవసరం పశువులు దాహం తీర్చేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ ద్వారా మండల వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో నీటి తొట్టెలను నిర్మాణానికి అనుమతి ఇవ్వడం జరిగింది. రెండు వారాల లోపల పూర్తి చేయాలి ఒక్కొక్క నీటి తొట్టి నిర్మాణం కోసం 31,250 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. గ్రామాల్లోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు కెంచప్ప యాదవ్, చెరువు ఆయకట్ట సంఘం అధ్యక్షుడు ఎం శ్రీధర్,యూనిట్ ఇంచార్జ్ రంగనాథ్, సీనియర్ నాయకులు శ్రీనివాసచార్, డాక్టర్ కృష్ణప్ప, ఉపాధి హామీ సిబ్బంది, ఆయా గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు



# ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ దేవతలకు బోనాలు సమర్పణ



**కూడేరు ఏప్రిల్ 1 మనంన్యూస్ :** కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామం నందు నూతన సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ ప్రజలు మంగళవారం గ్రామదేవతలకు బోనాల సమర్పించారు, గ్రామ నడిమధ్యలో వున్న బొడ్రాయి దగ్గర కుబోనాలుతో మహిళలు పిల్లలు ఊరేగింపుగా కలిసివచ్చి ఊరేగింపుతో గ్రామంలో ఉన్న గ్రామ దేవతలు అయినటు వంటి పోతులయ్యస్వామి, పెద్దమ్మ ,మరెమ్మ, కుంటేమ్మ, ముత్యాలమ్మ, సుంకలమ్మ గ్రామదేవతలు అయిన అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది, ఈ సందర్భంగా గ్రామ దేవతలను ప్రత్యేక అలంకరణలతో అలంకరించివివిధ రకాల పుష్పాలతో ఆకు పూజలతో స్వాములవారిని శ్రద్ధలతో పూజించి మృక్కులు తీర్చడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ప్రతి సంవత్సరం లాగానే బోనాల సమర్పిస్తే మంచి వర్షాలు పాడిపంటలు ప్రజలందరూ ఆరోగ్యాలతో ఉంటారని ప్రజలకు నమ్మకం విశ్వాసం అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందా రామాంజనేయులు, మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, పుట్టా నరేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు, ఆదెన్న తదితరులు గ్రామ పెద్దలు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు..

# డాక్టర్ హెచ్ అక్కులప్ప మాదిగకు"జాతీయ ఉత్తమ సేవారత్న అవార్డు""రావడం మాదిగ జాతికే గర్వకారణం

**– శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ అనంతపురం సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ**



**శెట్టూరు ఏప్రిల్ 1 మనంన్యూస్ :** అనంతపురం ఉమ్మడి జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గం మారుమూల గ్రామమైన కాపర్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి, ఆటో డ్రైవర్ గా తన జీవన ప్రయాణం సాగిస్తూ గత 30 సంవత్సరాల క్రితం దండోరా మాదిగ హక్కుల కోసం పోరాటం చేస్తూమాదిగ తొలితరం ఉద్యమనేత స్వర్గీయ కె ఎస్ బాబు మాదిగ నాయకత్వంలో కళ్యాణదుర్గం మండల,తాలూకాడివిజన్, జిల్లా అధ్యక్షులుగా ఉమ్మడి జిల్లా ప్రజలకు ఉద్యమాల ద్వారా అనేక సేవలందిస్తూఅంచలంచెలుగాఎదుగుతూ సమాజంలో అసమానతలు తొలగించేందుకు బడుగు బలహీన వర్గాలకు అనేక సేవలు అందించినందుకు రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధిగా డాక్టర్ హెచ్ అక్కులప్ప మాదిగ సేవలను గుర్తించి డాక్టరేట్ గాను,మరల విజయ వాడలో ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా జాతీయ ఉత్తమ సేవారత్న అవార్డును డాక్టర్ అక్కలప్ప మాదిగకు రావడం మాదిగ జాతికే గర్వకారణం అని ఎమ్మార్పీఎస్ అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులుటైగర్ వన్నూరుస్వామి మాదిగ పత్రిక విలేకరుల సమావేశంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

- వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు మరియు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి
- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 01 మనంన్యూస్ :**
వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూ కేటాయింపు మరియు రీసర్వే పనుల మీద సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే లో భాగంగా 31 పైలెట్ గ్రామాల లో గ్రౌండ్ ట్రూ థింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం గ్రౌండ్ వ్యాలిడేషన్ జరుగుతోందని, ఈ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. అలాగే రీసర్వేలో ఏమైనా భూస్వాములకు అభ్యంతరములు ఉంటే వాటిని అర్జీ రూపంలో తీసుకొని, సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి విచారణ జరిపి వాటిని పరిష్కరించాలన్నారు. అలాగే రీసర్వే ఉప తహసీల్దార్లు అప్పీళ్ళను స్వీకరించి వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. రెండవ దశలో గుర్తించిన ప్రతి మండలానికి రెండు గ్రామాలలో గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరి హద్దులు ప్రభుత్వ భూముల సరిహద్దులను సర్వే చేసి పూర్తి చేయాలన్నారు. రీసర్వే బృందాలు నిర్ణీత సమ యంలో క్షేత్రస్థాయిలో రీసర్వే పనులకు హాజరుకావాలని,



అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్వే మరియు భూమి రికార్డుల అసిస్టెంట్ డైరెక్టర్‌కి సూచించారు. ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్ల పనితీరుపైన పరిశీలించడం జరుగుతోందని, ఈ పరిశీలనలో ఎవరి పనితీరు అయిన సరిగా లేదని గుర్తించినచో వారిపైన కఠిన చర్యలు శాఖా పరంగా తీసుకొనడం జరుగుతుందన్నారు. కావున గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వే అధికారులు వారికి వచ్చిన అర్జీలను క్షేత్ర పరిశీలన చేసి సంబంధిత వారికి నోటీసులు జారీచేసి నిర్ణీత సమయములో వాటిపైన సరియైన చర్యలు తీసుకోవాలన్నారు. భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. అలాగే భూసేకరణ పనుల మీద సమీక్షలో భాగంగా ముఖ్యంగా 544డి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు వారి డివిజన్లో ఉన్న పెండింగ్ పనుల మీద రోజువారి సమీక్ష జరిపి పురోగతి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, తహసీల్దార్ లు, భారత జాతీయ రహదారుల అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ తరుణ్ కుమార్, కలెక్టరేట్ భూ విభాగపు సూపరింటెండెంట్ రియజుద్దీన్, మండల సర్వేయర్లు, రీ సర్వే ఉప తహసీల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎర్ర బ్యాడ్జిలతో నిరసన...విజయవంతం చెయ్యండి

**రాయదుర్గం ఏప్రిల్ 1 మనంన్యూస్ :** ఏపీపిటీడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడే అనగా బుధవారం 2,3 ఏప్రిల్ 2025 న రాయదుర్గం ఏపీఎస్ఆటిసి నందు ఎర్ర బ్యాడ్జీలతో రెండు రోజుల పాటు చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు ఓ ప్రకటనను విడుదల చేశారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏపీపీటీడీ ఉద్యోగుల సమస్యల పై వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ విజయవాడ వినతి పత్రం సమర్పించడం జరిగినది. కానీ ఫలితం శూన్యం. ఈ



నేపథ్యంలో మెమోరండంలో ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరి ష్కారం కొరకు రెండు రోజులపాటు బుధ గురు వారాలలో రాయదుర్గం ఆర్టీసీ డిపో నందు ఉదయం 5 మొదట డ్యూటీ నుండి ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియ జేయాలని కమిటీ నిర్ణయించడం జరిగినది. కావున డిపోలో అందు బాటులో ఉన్నటువంటి రాష్ట్ర, జోనల్, రీజనల్ నాయకులుఉద్యోగులందరూహాజరై రెండు రోజులపాటు జరిగే కార్యక్రమాన్ని విజ యంతం చేయాలని డిపో, గ్యారేజ్ కమిటీ హెచ్ టి స్వామి పిలుపునిచ్చారు.

# ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ

- కలెక్టరేట్ లో ఘనంగా పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ
- పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల తదితరులు

**అనంతపురం, కలెక్టరేట్ ఏప్రిల్ 01 మనంన్యూస్ :**
అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం సాయంత్రం పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి డిఆర్ఓఏ. మలోల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సామూహికంగా నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవం జీవితకాలం గుర్తించుకునే అరుదైన కార్యక్రమం అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ ఆరోగ్యం బాగుండాలని, వారంతా వారి అలవాట్లు, కుటుంబ సభ్యుల పట్ల నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను నెరవేర్చుకోవాలని, ప్రతిరోజు వ్యాయామాలను చేసుకుంటూ మంచి ఆరోగ్యాంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం.. శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేత :ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ప్రభుత్వ



డిగ్రీ కళాశాల హిస్టరీ లెక్చరర్ కే.అనంతరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయం అనంతపురం జూనియర్ అసిస్టెంట్ నంద నాయక్, గుత్తి తాసిల్దారు వారి కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ టి. శివశంకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) న్యూ టౌన్ అనంతపురం జూనియర్ లెక్చరర్ కే సి చంద్ర శేఖర్ రెడ్డిలను, జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారందరికీ శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేశారు. అందించిన మొక్కను జాగ్రత్తగా నాటాలని, ప్రతిరోజునీరు పోయాలని, దానిని పెరిగి పెద్దయ్యే వరకు సంరక్షించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇది నేను పదవీ విరమణ పొందిన రోజున నాటిన మొక్క, దీనిని నేను సంరక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయాలన్నారు. అనం తరం జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ మలోల, రిజిస్టర్ భార్గవ్ గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, సర్వే ఏటి రూపుల నాయక్, రిజిస్టర్ భార్గవ్, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, వివిధ శాఖలఅధికారులు,పదవీవిరమణచేస్తున్న ఉద్యోగులు,వారికుటుంబసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో.. క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు



**అనంతపురం, ఏప్రిల్ 01, మనంన్యూస్ :** మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు 31 వ డివిజన్ ఓబుళదేవ నగర్ పరిసర ప్రాంతాలలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఒకటో తారీకు పొద్దున్నే వచ్చి పింఛన్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని కూటమి ప్రభుత్వం చాలా బాగా పొద్దున్నే పింఛన్లు పంపిణీ చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయ సిబ్బందిశ్రావణి,తెలుగు దేశం నాయకులు రామకృష్ణ నాయుడు, తెలుగుదేశం మహిళ కార్యదర్శి నాగమ్మ, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు పేదల సేవలో ఉండాలి

మాట్లాడుతూ అభివృద్ధిలో రాయదుర్గం నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తాళ్లకెర గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్లు, ఇళ్లు, పెన్షన్లు కావాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గ్రామంలో ఒక కోటి 47 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైన్లను మంజూరు చేస్తామన్నారు. పీహెచ్సి భవనం, సబ్ సెంటర్ పునర్నిర్మానం చేస్తామని, ఇల్లు, స్థలం లేని వారికి ఇల్లు, స్థలం అందించేలా చూస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో స్థలం, ఇల్లు లేని వారు ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారని, పేదరికం లేని సమాజ నిర్మాణాన్ని సాధించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పేదల సేవలో ఉండాలని ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారన్నారు. గ్రామాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయొచ్చు, అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అనేది చూసుకొని ప్రభుత్వం నుంచి సహాయం చేసే ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో ఈరోజు ప్రభుత్వ విప్ తో కలిసి పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే సంబంధిత లబ్ధిదారుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం కావాలంటే చేయడం, సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా చేపట్టడం జరుగుతోందని, పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఏ గ్రామంలోగానీ, ఏ పట్టణంలోగానీ తాగునీటి సమస్య రాకుండా ప్రతిరోజు ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. వేసవికాలంలో ఎటువంటి సమస్య లేకుండా తాగునీటిని అందించడంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఎలాంటి నీరు తాగుతున్నారు అనేదానిపై నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలని హెల్త్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కరువు జిల్లాలో ఎక్కడ వర్షం పడుతుందో అక్కడే నీటిని నిలబెట్టేలా వాటర్ స్టోరేజ్ స్ట్రక్చర్స్ ని కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఆ తరువాత గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టెకు విప్, జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఏడు రోజుల్లోగా పశువుల నీటి తొట్టెను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు రామప్పకు చెందిన పశువుల షెడ్ ను విప్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన పశువుల షెడ్ ను ఉపయోగించుకోవాలని రైతుకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా పర్యాటకశాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.